17వ
నేటి దినపత్రిక
# సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,3 జనవరి 2024


## నిత్యావసర సరుకులను సకాలంలో పంపిణీ చేయాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ప్రతినెలా ఎండీయూ వాహనాల ద్వారా పంపిణీ చేసే నిత్యావసర సరుకులను సకాలంలో పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఎండీయూ వాహనదారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ పట్టణం పేర్రాజుపేట, గుడారిగుంట ప్రాంతాల్లో బియ్యం కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న ఎండీయు వాహనాలను జేసీ ఇలక్కియ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్డుదారులకు పంపిణీ చేస్తున్న బియ్యం, ఇతర సరుకుల తూకం, ధర, నాణ్యతలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల పేద ప్రజలకు పంపిణీ చేసే నిత్యవసర సరుకులను గడప వద్దకే ఎండీయూ వాహనాల ద్వారా పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎండీయూ వాహనదారులు సకాలంలో సరుకులు పంపిణీ చేపట్టాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే ఎండీయూ వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఎండీయూ వాహనాల ద్వారా సరుకుల పంపిణీ చేసే సమయంలో ఆ క్లస్టర్ పరిధిలో గల వాలంటీర్లు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయడంతోపాటు ముందుగానే బియ్యం కార్డుదారులకు సమాచారం తెలియపరచాలని జేసీ ఇలక్కియ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో జేసీ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ ప్రసాద్, ఎంఎస్ఓలు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## సీఎం జగన్ వినూత్న సంస్కరణలతో విద్యాభివృద్ధికి కృషి

– మంత్రి తానేటి వనిత



**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విద్యారంగంలో వినూత్నసంస్కరణలుతీసుకొచ్చి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని రాష్ట్ర హెూం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం దొమ్మేరు లో నిర్వహించిన ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెూంమంత్రి తానేటి వనిత హాజరయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో 8వ తరగతి విద్యార్థులకు మండలాల వారీగా నిర్వహించిన మండలస్థాయి ట్యాబ్‌ల పంపిణీ ప్రారంభించి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జగనన్న ప్రభుత్వంలో జరిగిన విద్యా సంస్కరణలపై ఇంగ్లీష్ లో మాట్లాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ట్యాబ్‌ల పంపిణీ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయడం సరికాదని, ప్రభుత్వంపై బురద జల్లే అబద్ధపు ప్రచారాలను తల్లిదండ్రులు నమ్మవద్దని తెలిపారు. బైజుస్ కంటెంట్ తో పిల్లలకు ప్రభుత్వం అందించే ఉచిత ట్యాబ్ లలో లాకింగ్ విధానం కూడా ఉందన్నారు. ఒకవేళ ఎవరికైనా ఇబ్బంది కలిగితే సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటారని వివరించారు. పిల్లలకు మనం ఇవ్వగలిగే ఆస్తి చదువు ఒక్కటే అని బలంగా నమ్మిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆశయాన్ని నెరవేర్చే దిశగా తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. జగనన్న విద్యా కానుక కింద ఉచితంగా పాఠ్యపుస్తకాలను, నోటుబుక్కులను, బ్యాగులు, యూనిఫామ్ అందచేస్తున్నారు. బాలకార్మికవ్యవస్థ నిర్మూలన ధ్యేయంగా అమ్మ ఒడి పథకం కింద చదువుకున్న విద్యార్థి తల్లి ఖాతాలో రూ 15 వేలు జమ చేయడం జరుగుతుందన్నారు. జగనన్న నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్‌కు దీటుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. విద్యాభివృద్ధి కోసం జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఇలా అనేక సంస్కరణలతో విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వినూత్న మార్పులు కారణంగా ఈరోజున పిల్లలందరూ కూడా గవర్నమెంట్ స్కూల్స్‌లో చదువుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. గతంలో గవర్నమెంట్ స్కూల్ కి పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు ఇష్టపడే వారు కాదని ఇంగ్లీష్ మీడియం చదువుల కోసం కాన్వెంట్ లకు పంపించే వారని తెలిపారు.కానీ ఇప్పుడు ప్రైవేట్ స్కూల్స్, కాన్వెంట్లకు దీటుగా గవర్నమెంట్ స్కూల్స్ నాడు–నేడు కార్యక్రమం ద్వారా తీర్చిదిద్ది ప్రభుత్వ బడుల్లో సీట్లు ఖాళీ లేవు అనే స్థితికి తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దిశగా విద్యా రంగంపైవేలకోట్లరూపాయలుఖర్చుచేస్తున్నారన్నారు. పిల్లలంద రూ పౌష్టికాహారంతో ఆరోగ్యంగా, బలంగా ఉండాలనే సంకల్పంతో గోరు ముద్దద్వారా రుచికరమైన, పౌష్టిక ఆహారం అందజేస్తున్నామ న్నారు. చిన్నారులు, విద్యార్థుల కోసం గతంలో ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయలేదన్నారు. విద్యార్థులను,వారితల్లిదండ్రులను ప్రోత్సహి ంచే విధంగాఈరోజు కార్యక్రమంతీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యాధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## 2వ విడత జగనన్న సురక్ష వైద్య శిబిరం

– గ్రామీణ ప్రాంతాల్లో మంగళ శుక్రవారాల్లో
– పట్టణ ప్రాంతాల్లో ప్రతి బుధవారం
– రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు
– కలెక్టర్ మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తొలి జగనన్న ఆరోగ్య సురక్ష కింద... వైద్య శిబిరాలు నిర్వహించి, వాటికి కొనసాగింపుగా 2 వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తునట్లు జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తోర్రేడు సచివాలయం – 1లో " 2 వ విడత జగనన్న సురక్ష వైద్య శిబిరం" ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ, ఆరోగ్య భరోసా ఇవ్వడం జరుగుతోందని అన్నారు. ఆ నేపథ్యంలో ఇప్పటికే 1 వ విడత జగనన్న సురక్ష వైద్య శిబిరం కింద జిల్లాలో 441 వైద్య శిబిరాలు నిర్వహించి విద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు.

వారికి వైద్య పరీక్షలు చెయ్యడంతో పాటు ఉచితంగా మందులు కూడా అందచేశా మన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి సందర్భంలో ఎక్కువగా సుగర్, బిపి సంబందించిన వారు ఉన్నారని , వారికి సరైన సమయంలో చికిత్స చేసి మందులు వాడటం వల్ల తదుపరి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. ఆ క్రమంలో 2 వ విడత 2వ విడత జగనన్న సురక్ష వైద్య శిబిరం ద్వారా అనుసంధాన వైద్య సేవలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతి ఆరునెలలు ఒకసారి ఆయా గ్రామాల్లో పట్టణ ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మంగళ, శుక్రవారాల్లో వారంలో రెండు సార్లు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి బుధవారం ఒకసారి ఈ వైద్య శిబిరాలను ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని మాధవీలత పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా నూతన ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారా రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అంద చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కింద గ్రామాల్లో మొబైల్ వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా మందులు అందచేసి, ఆరోగ్య భద్రత కోసం డాక్టర్లు సేవలందించ నున్నట్లు తెలిపారు. వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి వైద్య శిబిరాల వివరాలు ముందస్తుగా తెలియ చేయనున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలిపారు.

అంతకు ముందు తోర్రేడు సచివాలయం 1 వద్ద ఏర్పాటు చేసిన శిబిరాన్ని సందర్శించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, గతంలో డాక్టర్లు సూచించిన కేర్ షీట్, ప్రస్తుత ఆరోగ్య స్థితి పై ఆరా తీశారు. జగనన్న కంటి వెలుగు పథకం కింద కంటి అద్దాలు అందచేశారు. కలెక్టర్ వెంట డి ఏం హెచ్ వో డా కె. వేంకటేశ్వర రావు, ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డా పి. ప్రియాంక, తహశీల్దార్ పి. చిన్నారావు, ఎంపీడీవో , సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్.ఆరోగ్య బీమా పథకం నిరుపేదలకు రక్షణ

– జె.సి.ఎస్.కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** వై.ఎస్.ఆర్.ఆరోగ్య బీమా పథకం నిరుపేదలకు రక్షణ ఎంతో తోడ్పాటుని ఇస్తుందని బొడ్డు సత్యనారాయణ, తెలియజేశారు.మంగళవారం వరరామచంద్రాపురం,గ్రామానికి చెందిన చదల నరేష్ రెడ్డి,అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న వడ్డిగూడెం, సర్పంచ్ సోడి నర్సమ్మ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు బీమా లక్ష రూపాయ లకు గాను,తక్షణ సహాయం క్రింద 10,000/–రూపాయలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య,విలేజ్ పోలీస్ వాలంట్రీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు సంఘీభావం..

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** గత 22 రోజులుగా తమ సమస్యలు పరిష్కారం కోరుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు ఆశా కార్యకర్తలు మంగళవారం సంఘీభావం తెలిపారు. సమ్మెలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న దీక్షా శిబిరానికి పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు తరలివచ్చి దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు గంగాభవాని మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు అంగన్వాడీల కార్యకర్తల సమ్మెకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ అంగన్వాడీ డిమాండ్లు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని దిగిబట్టారు.ఈ దీక్షలో అంగన్వాడీల సెక్టార్ అధ్యక్షురాలు కాకరపల్లి సునీత,ఎన్ అమలావతి, సిహెచ్ వెంకటలక్ష్మి, జె రాణి, పి నూకరత్నం,ఆర్ రత్నకుమారి, పి దురా సూర్య కుమారి, కే రమ్య పి గంగాభవాని, కే బంగారుపాప, అంగన్వాడి కార్యకర్తలు,హెల్పర్స్, సిపిఐఎంఎల్ లిబరేషన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య అక్షంతల ర్యాలీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రామయ్యా స్పర్శ అక్షంతలు వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత అక్షింతలను స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో భద్రపరిచి మేళ తాళాలతో, విశ్వహిందూ పరిషత్ సభ్యులుతో పాటు స్థానిక భక్తజనులు సుమారుగా 400 మంది పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ దగ్గర గల వినాయకుని ఆలయంలో పూజ నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా మేళతాళాలతో, కోలాట కార్యక్రమాలతో ,భజన బృందాలతో కలిసి అక్షంతలను రామ ఆలయ క్యాలెండర్ కరపత్రములు అక్షంతలు భక్తులందరికీ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులందరికి విశ్వహిందూ పరిషత్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## విద్య వలన విజ్ఞానం పెరుగుతుంది..

–ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులను అభ్యసించాలి
–కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేశాం
–8వ తరగతి విద్యార్థులకు 32 టాబ్ పంపిణీ చేసాం
–హెూం మంత్రి డా. తానేటి వనిత



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులను అభ్యసించే దిశగా విద్యావిధానంలో వినూత్నమైన మార్పులు డిజిటలైజేషన్ తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర హెూం శాఖ మంత్రి డా.తానేటి వనిత పేర్కొన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం పెద్దేవం జి .ఎస్ రావు జిల్లా పరిషత్ హై స్కూల్ లో 8వ తరగతి పిల్లలకు 32 ట్యాబ్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర హెూం శాఖ మంత్రి డా.తానేటి వనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి తానేటి వనితకు స్థానిక నాయకులువెంకట్రావు,తోటరామకృష్ణ పుష్ప గుచ్ఛాన్ని అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి డా.తానేటి వనిత మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నాడు – నేడు ద్వారా పాఠశాలను ఆధునికరించి, మౌలిక సదుపాయాలను కల్పించిందన్నారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్స్, ఫర్నిచర్, విద్యుత్, ఫ్యాన్స్ వంటి మౌలిక సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నేడు జగనన్న ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయటం జరిగిందని పేర్కొన్నారు. విద్య అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నదే జగనన్న లక్ష్య మన్నారు. విద్య వలన విజ్ఞానం కలుగుతుందని తద్వారా మంచి ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు.తల్లితండ్రులువారిపిల్లలను చదివించే సమయంలో ఆర్థిక ఇబ్బందులకు గురికాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న విద్యార్థుల కొరకు ఒక మేనమామగా అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక , వసతి దీవెన, విదేశీ విద్యా వంటి పథకాలు ద్వారా ప్రయోజనాన్ని చేకూర్చుతున్నారనిప్రతిఒక్కరుసద్వినియోగం చేసుకోవాల న్నారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా రక్తహీనతను అధిగమించే దిశగా జగనన్న గోరుముద్దద్వారాపౌష్టికాహారంఅందించడం జరుగుతుంద న్నారు. విద్యార్థుల్లో ఐరన్ కంటెంట్ పెరిగే విధంగా ఉదయం రాగి జావ, సాయంత్రం చిక్కీలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ విదేశాల్లో ఏ ప్రాంతానికి వెళ్ళిన మన పిల్లలు వెనకడుగు వెయ్యకుండా పోటీ తత్వంలో మరింత మెరుగుపడే దిశగా ఇంగ్లీష్ విద్యను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యాభ్యాస సమయంలో మరింత మెలకువలను డిజిటల్ బోధన నేర్చుకునే దిశగా నేడు ట్యాబ్ లను కూడా విద్యార్థులకు అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హెూం మంత్రి డా. తానేటి వనిత 8వ తరగతి విద్యార్థులకు32టాబ్‌లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు & వైస్ ప్రెసిడెంట్ తోట రామకృష్ణ. మాట్లాడుతూ నాడు నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసిన ఘనత మన సీఎం జగన్ అన్నది అని, అలాగే మీరంతా ఉన్నత చదువులు చదువుకోవాలని గ్రామానికి పేరుప్రతిష్టలు తీసుకురావాలని పిల్లలందరికీ తెలియచేశారు. అనంతరం పిల్లలందరికీ స్వీట్స్ పంచిపెట్టడంజరిగింది.ఈ కార్యక్ర మంలో జడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఏఎంసి వైస్ చైర్మన్ కొలిశెట్టి నాగేశ్వరరావు, తాళ్లపూడి మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, కో ఆప్షన్ నెంబర్ పసలపూడి కటాక్షం, అన్నదేవరపేట సొసైటీ చైర్మన్ పోసిన శ్రీకృష్ణదేవరాయలు,పిట్ట శ్రీను, సిద్ధంశెట్టి కృష్ణ, మండల యూత్ ప్రెసిడెంట్ చిన్న, ముప్పిడి దమయంతి,హై స్కూల్ కమిటీ చైర్మన్ నా మన వీర వెంకటరావు, వార్డు నెంబర్లు మైలవరపు రాధాకృష్ణ, ఎండపల్లి పద్మావతి, పెదవేగి వీరమని, కొయ్యమంగా, పట్టపు స్వర్ణకుమారి, కంకిపాటి రవి, వైఎస్సార్సీపీ నాయకులు పసలపూడి రాజశేఖర్, పులపల్లి ప్రకాష్, బట్టు సుబ్బారావు, చామకూరి సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాడుకొని వదిలేయడం న్యాయమా.. జగనన్న



– పండుగలు మీకు.. పస్తులు మాకా?
– దున్నపోతుకు వినతిపత్రం అందించిన అంగన్వాడీలు

**పెరవలి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అన్ని రకాల పథకాలను విజయవంతం చేయడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని నాడు పాదయాత్రలో అంగన్వాడీ వర్కర్లకు టీచర్లకు ఇచ్చిన హామీలు మేరకు తామంతా ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌కు సంపూర్ణ మద్దతు ఇచ్చామని తాము తమ కుటుంబ సభ్యులందరూ వైసిపి అధికారంలో రావడానికి సంపూర్ణ సహకారం అందించామని కానీ ఇప్పుడు తమను కూరలో కరివేపాకుల తీసిపారేస్తున్నారని తమకు ఇస్తానన్న హామీలనే నెరవేర్చమని తాము అడుగుతే తమను పట్టించుకునే వారే లేరని అంగన్వాడీలు వాపోయారు. పెరవలి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద జనవరి 2వ తేదీ మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు. వరుసగా 22వ రోజు చేస్తున్న సమ్మె శిబిరంలో దున్నపోతుకు వినతి పత్రం అందించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి నాయకులు మాట్లాడుతూ తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని గత 22 రోజులుగా తాము చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం గానీ సంబంధిత మంత్రులు అధికారులు గానీ పట్టించుకోవడం లేదని అందుకు నిరసనగా తాము దున్నపోతుకు వినతిపత్రం అందించామని వారు తెలియజేశారు. వరుసగా పండుగలు ఉన్న ప్రస్తుత తరుణంలో పండగ మీకు.. పస్తులు మాకా? అని ప్రశ్నించారు.

పండుగల సందర్భంగా తమ సొంత ఊర్లలో కుటుంబాలతో గడపాల్సిన తాము ఇలా నిరసన దీక్ష శిబిరాల్లో కూర్చోవడం చాలా బాధాకరం అన్నారు ఎన్నికల ముందు అక్కచెల్లెమ్మలంటూ ఊదరగొట్టిన జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు అంగన్వాడీలు అక్క చెల్లెమ్మలలా కనబడటం లేదా అని వారు ప్రశ్నించారు బిల్లులు ఇవ్వకపోయినా వాటిని మా వేతనాల నుండి కట్టామని తమ కష్టార్జితంతో సామాన్లు కొని గర్భిణీలకు పిల్లలకు అండగా ఉండేవారమనీ వారు గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు తమను రోడ్డుపై కూర్చోబెట్టిందని వారు వాపోయారు ఇప్పటివరకు సిఐటియు అండతో ఆందోళన చేస్తున్న తాము భవిష్యత్తులో అందర్నీ కలుపుకొని మా పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని వారు హెచ్చరించారు తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పెరవలిప్రాజెక్టు సెక్రటరీ కే కృష్ణవేణి, బి నాగవేణి సెక్టర్ లీడర్స్ సిహెచ్ విశాలి నిర్మల కన్యాకుమారి రాణి శాంతకుమారి రామలక్ష్మి దుర్గా లక్ష్మి పెరవలి మండలానికి చెందిన టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## అయోధ్య రాముని స్పర్శ అక్షింతలను భక్తులకు పంచిన విశ్వహిందూ పరిషత్



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** అయోధ్యరాముని స్పర్శ అక్షింతలను విశ్వ హిందూ పరిషత్ సభ్యులు పట్టణంలో భక్తులకు మంగళవారం పంచారు. మండల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తొలుత స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి ఆల యంలో భద్రపరిచిన అక్షింతలను భక్తులు మేళతాళాలతో పురవీధుల గుండా ఊరేగింపుగా పాత బస్టాండ్ వద్ద లక్ష్మీ గణపతి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో విహెచ్పి సభ్యులు, మహిళ భక్తి సమాజంలు బృంద గానం చేస్తూ, మేళ తేలాలతో కోలాట కార్యక్రమాలు నిర్వహిస్తూ అయోధ్య రాముని స్పర్శ అక్షింతలు, రామాలయం క్యాలెండర్ లను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విహెచ్పి నేతలు, కార్యకర్తలు, సుమారు 400 మంది మహిళా భక్తి సమాజ సభ్యులు పాల్గొన్నారు.

## జీతం పెంచమంటే ఉద్యోగాలు తీసేస్తారా

– ప్రభుత్వంపై ద్వజమెత్తిన అంగన్వాడి ఉద్యోగులు
– రోడ్‌పై వినతి పత్రములు అగ్నికి ఆహుతి



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** తమ న్యాయమైన కోర్కెలను తీర్చమని గత ఇరువై రెండు రోజులుగా అంగన్వాడి ఉద్యోగులు శాంతి యుతంగా నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వం మా కోర్కెలు తీరుస్తుందనే ఆశతో ఉన్న వీరికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిం చకపోవంతో ప్రభుత్వంపై ద్వజమెత్తిన అంగన్వాడి ఉద్యోగులు. జనవరి ఐదవ తారీకులోగా ఉద్యోగులంతా విధులకు హాజరు కావాలని లేనిచో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపిన జిల్లా కలెక్టర్. ప్రభుత్వం నుండి సానుకూలమైన స్పందన రాకపో దంతో ఒక్క సారిగా ఉద్యోగులంతా ప్రభుత్వంపై ద్వజమెత్తి ఆ కాపీలను రోడ్ పై అగ్నికి ఆహుతి చేసి జీతాలు పెంచమంటే ఉద్యో గాలు తీసేస్తారా అంటూ నినాదాలు చేసారు. ఉద్యోగాలు తీసేసినా సరే మా న్యాయమైన కోర్కెలు తీర్చేవరకు నిరసన తెలియజేస్తామని అప్పటివరకు నిరసన ఆపేది లేదని,నిరసనను ఇంకా ఉధృతం చేస్తామని ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. నాగ లక్ష్మి, జి.అనంత లక్ష్మి దేవి, జి.రాధా మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాలకు కంప్యూటర్ల వితరణ

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ముంబాయికి చెందిన మహా అవతార్ బాబాజి తదేకం ఫౌండేషన్ వారు ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశా లకు రెండు కంప్యూటర్లను వితరణ చేశారు. అలాగే బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణానికి రెండు లక్షలు రూపాయల యల ఆర్థిక సహాయం అందించారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల జనసేన పార్టీ కోఆర్డినేటర్ కదలి ఈశ్వరి చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సునీత కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగు ణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు తగిన శిక్షణ పొందేం దుకు కంప్యూటర్లను వితరణ చేయడం అభినందించదగ్గ విషయమ న్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించిన తర్వాత మరికొందరికి సహాయం అందించేలా ఉండాలని ఆమె విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పల్ డాక్టర్ బి చెన్నారావు, ఎన్ ఎస్ఎస్పిఓ డాక్టర్ ప్రయోగ మూర్తి ప్రగడ వెంకటేశ్వర్లు, కే సురేష్ శ్రీమతి లక్ష్మి శ్రీమద్ పుష్ప పాల్గొని కదలి ఈశ్వరు దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం
3 జనవరి 2024
2

## విద్యుద్ఘాతంతో కార్మికునికి గాయాలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : పొలం వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతంతో ఒవ్వక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సామర్లకోటలో చోటు చేసుకుంది. సామర్లకోట పట్టణ శివారు కందకం ప్రాంతానికి చెందిన నాతి చిట్టిరాజు (56) విద్యుత్ స్థంబాల కార్మికునిగా పనులు చేస్తుంటాడు.మంగళవారం సామర్లకోట శివారు ఎ.డి.బి రోడ్డు రాక్ సిరామిక్ సమీపాన ఓ వ్యవసాయ పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎట్ మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో చిట్టి రాజుకు శరీరం అంతా కాలి తీవ్ర గాయాలయ్యాయి.ఆయన ఆరోగ్యపరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం సామర్లకోట ప్రభుత్వాసుపత్రి కి తరలించగా ఆసుపత్రి వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించారు.

## మోడరన్‌లో ఘనంగా క్రీడావారోత్సవాలు ప్రారంభం



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు క్రీడలు దోహదపడతాయని మోడరన్ అధినేత లయన్ జి.వి.రావు పేర్కొన్నారు. మంగళవారం మోడరన్ హైస్కూల్ నందు క్రీడావారోత్సవాలు ఘనంగా ప్రారంభం అయిన నేపథ్యంలో మోడరన్ అధినేత లయన్ జి.వి.రావు,హెడ్ మాస్టర్ఎం.చిట్టిబాబు క్రీడాజ్యోతి వెలిగించి క్రీడావారోత్సవాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ కేరింతలతో క్రీడా జ్యోతిని పట్టణ వీధుల్లో ప్రదర్శించారు. అనంతరం వివిధ క్రీడాపోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడరన్ హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతాయని, విద్యార్థుల్లో సమానత్వం, సౌరుభ్రాతృత్వ పెంపొందిస్తాయని పేర్కొంటూ, విద్యార్థులు జయాపజయలు సమానంగా స్వీకరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





రంపచోడవరం, మేజర్‌న్యూస్ : రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో 2024 నూతనసంవత్సరవేడుకలు ఘనంగా జరిగాయి. రంపచోడవరం ఐటిడిఏ పిఓ కార్యాలయంలో వివిధ శాఖ అధికారులతో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ముందుగా ఈ ప్రాంత ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వివిధ శాఖలు సంబంధించిన అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు ప్రాజెక్ట్ అధికారికి బొకేలు అందజేసి, అదేవిధంగా మరి కొంతమంది నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా కేకులు కట్ చేసి ప్రాజెక్ట్ అధికారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ గ్రామంలో నెట్ వర్క్ సేవలు, ప్రజలందరికీ సకాలంలో వైద్య సేవలు, త్రాగునీరు, విద్యాభివృద్ధి, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఏజెన్సీలో నిరుపేద కొండ రెడ్డి కులస్తులకు ఇళ్లు, రహదారులు, అంగన్వాడీ కేంద్రాలు, త్రాగునీరు ఏర్పాటు చేయడం కోసం గృహ నిర్మాణ సంస్థ ద్వారా గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయుటకు ప్రస్తుతం ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాస రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజ్, డియస్ శాస్త్రి, ఐటీడీఏ ఏవో డివిఎస్ రమణ, జెసిఐడిఎం పార్వతీశ్వరరావు, పిహెచ్ఓ చిట్టిబాబు, వెలుగు సిబ్బంది, గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ రాజ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, సుబ్బయ్య, ఏ.రవి, తాహసిల్దార్ పి.వి.వి.జె. కుమార్, పిఏఓ రాంబాబు, అన్ని మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.సబ్ కలెక్టర్ బంగ్లాలో..సోమవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ నివాస గృహ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ కేక్ కట్ చేసి,ఏజెన్సీప్రాంతంలోని ప్రజలకు నూతనసంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఏజెన్సీలో ప్రజలందరూ మంచి ఆరోగ్యంతో సుఖశాంతులతో జీవించాలని, సకాలంలో వర్షాలు పడి మంచి పంటలు పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర శాసనసభకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఎన్నికలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఏజెన్సీలో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది సబ్ కలెక్టర్‌కు బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె. దేవేంద్రుడు, తాహసిల్దార్ పి.వి.వి.జె. కుమార్, కె.శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ,సిహెచ్ శ్రీనివాసరావు, తాతారావు, సుబ్రమణ్యం, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్లు, డిప్యూటీ తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, రెవిన్యూ అసోసియేషన్అధ్యక్షుడుయస్.కె.జిలానీ,వివిధశాఖల అధికారులు,పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో సచివాలయ సిబ్బందిపై దాడి



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఆత్రేయపురం చిన్నపేటలో స్థానికులు సచివాలయ సిబ్బందిపై దాడి చేశారు మంగళవారం చిన్నపేటలో పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీ శుభ్రం చేస్తున్న సమయంలో ప్రక్కనే పార్కు చేసిన ఆటోపై బురద పడడంతో వివాదం తలెత్తింది. ఆటో యజమాని సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులపై దాడి చేసారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు. ఆత్రేయపురం గ్రామపంచాయతీలో పనిచేయుచున్న వికలాంగుడైన జీవివి సత్యనారాయణ చిన్నిపేటలో డ్రైనేజీ పూడికలు తీయించుచుండగా అదే పేటకు చెందిన బండి దిలీప్ తీయించిన డ్రైనేజీ పూడిక తన ఆటోపై పడిందని గొడవపడి సత్యనారాయణను కర్రతో కొట్టి గాయపరిచాడు. బాధితుడు పంచాయతీ ఆఫీసుకు తనని కొడుతున్నారని వెంటనే రమ్మని చెప్పగా అంతట పంచాయతీ సిబ్బంది సదరు గొడవ జరిగిన ప్రదేశానికి వెళ్లారు. ఆ సమయంలో డిజిటల్ అసిస్టెంట్ అయిన చింత సాయిరాంపై బండి రవికుమార్, బండి వినయ్, పమ్మి రాజ్ కుమార్, పమ్మీ బేబీ అందరూ కలిసి దుర్భాషలాడి సాయిరామ్ ను, సదరు సత్యనారాయణను దుర్భాషలాడి కొట్టారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై బి.వై. కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి ఇరువురిని చికిత్స నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ హాస్పిటల్ కి పంపినారు.

## గ్రంధాలయానికి కుర్చీల బహూకరణ




కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక శాఖా గ్రంధాలయం గాంధీనగర్ (వివేకానంద పార్క్) నకు కె.సత్యనారాయణ విబివిఆర్ చారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో 25 కుర్చీలను బహూకరించడం జరిగింది. గ్రంధాలయానికి విచ్చేసే పాఠకుల సౌకర్యార్థం కుర్చీలను బహూకరించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా కె.సత్యనారాయణ మాట్లాడుతూ గ్రంధాలయాలు పాఠకులకు ఎంతో ఉపయోగిస్తాయని, ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడానికి ముందుకు రావాలని గ్రంథాలయాలు యొక్క ఉపయోగాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ గ్రంథాలయలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ములం పాక శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతల సౌజన్యంతో ఈ గ్రంథాలయాన్ని బాగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.ఎల్.ఎన్.ఎస్.వి ప్రసాద్ కుర్చిలను ఇచ్చిన దాతకు కృతజ్ఞతలు తెలియజెసరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వి.ఎస్.రామకృష్ణ, కేసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి అక్షింతలను భక్తులకు అందజేస్తున్న జ్యోతుల మణి, జ్యోతుల లక్ష్మీదేవి



జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద గల కోటి మట్టి శివలింగాల తయారు చేస్తున్న కేంద్రం వద్ద అయోధ్య రాములు అక్షతలు భక్తులందరికీ అందజేస్తున్న జగ్గంపేట రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీ నుండి 22వ తేదీ వరకు అయోధ్య రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారు అక్షింతల పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని అందులో భాగస్వామ్యం చాలా ఆనందంగా ఉందని ఈనెల 22వ తేదీ ఈ అక్షింతలు ఎక్కడ ఉన్నా నెత్తిపై వేసుకుని రాములు కృపకు పాత్రులు అవుతారని అదేవిధంగా మిగిలిన అక్షరంతో ఒక కలశంలో పసుపు కుంకుమ నాటు ఆవు నెయ్యితో కలిపిన అక్షింతలు శుభకార్యాలకు భక్తి కార్యాలకు జీవితాంతం ఉంచుకోవచ్చని వారు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి పల్లెకు ప్రతి గడపకు ఈ అక్షతలు చేరే విధంగా భక్తులందరూ కృషి చేయాలని అన్నారు.

## శోభాయమానంగా సాగిన శోభాయాత్ర

- ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం చేయాలి. ..
- విశాఖ శారదా పీఠాధిపతి స్వాత్మనంద స్వామీజీ.



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం చేయాలంటూ రాజమండ్రి కంబాల చెరువు సెంటర్ దండి మార్చ్ నుంచి శోభాయమానంగా శోభాయాత్ర తెలుగు జాతికి వన్నెతెచ్చిన మహనీయుల ను గుర్రపు బగ్గిపై ఊరేగిస్తూ పుష్కర ఘాట్ వరకు విద్యార్థుల భారీ ర్యాలీ శోభాయాత్రను ప్రారంభించి తెలుగు వైభవాన్నివిశాఖ శారదా పీఠాధిపతి స్వాత్మనంద స్వామీజీ చాటి చెప్పారు. జనవరి 5 6 7 తేదీలలో గైట్ ప్రాంగణంలో నిర్వహించే ప్రపంచ తెలుగు మహా సభలు విజయవంతం చేయాలి అని అన్నారు. అనంతరం రాజమహేంద్రవరం అపుస్మ విద్యాసంస్థల విద్యార్థులు కంబాలచెరువు ఇన్కమ్ టాక్స్ ఆఫీసు నుండి జాంపేట ఆజాద్ చౌక్, జండా పంజా రోడ్, కందకం రోడ్డు, రాజరాజ నరేంద్రుని విగ్రహం వద్ద పుష్కర్ ఘాట్ వద్దకు.ర్యాలీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్గాని భరత్ రామ్ ,గజల్ శ్రీనివాస్, గైట్ అధినేత చైతన్య రాజు, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, డాక్టర్ అనసూరి పద్మలత రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుడిపూడి సారధి, రాజమహేంద్రవరం అపుస్మ విద్యాసంస్థల కరస్పాండెంట్లు, సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు పిల్లా జానకిరామయ్య




రామచంద్రపురం, మేజర్ న్యూస్ : ప్రముఖ క్రిమినల్ లాయర్ న్యాయవాది, రాజకీయ నాయకుడు, క్రీడాకారుడు దివంగత పిల్లా జానకి రామయ్య సేవలు చిరస్మరణీయమని పట్టణానికి చెందిన ప్రముఖ ప్రజా వైద్యుడు డాక్టర్ చెలికాని స్టాలిన్ అన్నారు. స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జానకిరామయ్య కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన నూతన క్యాలండర్, డైరీల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ స్టాలిన్ మాట్లాడుతూ న్యాయవాదిగా ఉచిత న్యాయ సహాయం అందించిన వ్యక్తిగా, క్రీడాకారుడుగా పట్టణంలో తొలిసారిగా క్రికెట్ అసోసియేషన్ స్థాపించిన వ్యక్తిగా, రాజకీయపరంగా ఎంతోమంది వ్యక్తులను నాయకులను చేసిన ఘనత జానకిరామయ్య కు దక్కిందని కొనియాడారు. ఈ సందర్భంగా దివంగత జానకి రామయ్య పేరుతో కుటుంబ సభ్యులు న్యాయవాదులు అయిన పిల్లా సూర్య ప్రకాశరావు, పిల్లా సూర్యారావు, పిల్లా పృధ్వీ లు ముద్రించిన నూతన సంవత్సర కేలండర్, డైరీ లను డాక్టర్ స్టాలిన్ ఆవిష్కరించి వాటిని న్యాయవాదులకు పంపిణీ చేశారు.దివంగత జానకి రామయ్య వద్ద జూనియర్ న్యాయవాదుల గా వున్న ఉండవల్లి గోపాల్, కె.వి.కృష్ణ, ఉండమట్ల శ్రీను, గాలింకి చిట్టిబాబు లు జానకిరామయ్య సేవలు మరువలేమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు డి.ఎస్.శర్మ, పలివెల సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ చిన్నం వీర్రెడ్డి, కోశాధికారి చక్రవర్తి, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్లా పృధ్వీ, మహిళా న్యాయవాదుల ప్రతినిధి కె.వి.సత్యవాణి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ తులసి, ఇనకోటి గంగాధర్, గోవిందాచార్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కులవృత్తుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత



కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కాకినాడ సిటిలో పి.ఏ.సి. సభ్యులు మరియు సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశానుసారం ముంతా వీరభద్రరావు ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు సామాజిక వర్గీయులకు అండగా నిలుతుందని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతా కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ తమ నాయకులు పవన్ కళ్యాణ్ సామాజికంగా అన్ని కులవృత్తుల వారినీ కలిసి వారి వారి సమస్యలను, అవసరాలను గుర్తించి పార్టీకి తెలియచేసి తద్వారా వాళ్ళను కులవృత్తులను కాపాడాలని బాధ్యతని అప్పచెప్పారన్నారు. అందులో భాగంగా నగరంలో అన్ని కులవృత్తులవారినీ కలవడం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా విశ్వబ్రాహ్మణులు ప్రధానంగా కోరుకుంటున్నది ఊర్లలో అద్దెలు బాగా పెరిగిపోయాయి షాపులను తీసుకునే పరిస్థితులలో లేరనీ వారు వారి వృత్తిపరంగా పనిచేసుకోడానికి ఒక స్థలం కావాలి అందుకు అవసరమైన అద్దెలను భరిస్తామనీ వృత్తిలో పనులు తగ్గాయనీ మరల కొత్తగా వచ్చిన బంగారు ఆభరణాల షాపుల్లో కూడా వీరికి ఉపాధి కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియచేయడం జరిగిందన్నారు. కాకినాడ లాంటి నగరంలో అన్ని రకాల కులాలు తమ వృత్తులని చేసుకుంటూ జీవనం సాగించాయని, ప్రస్తుత నగరీకరణలో జరుగుతున్న మార్పులలో కులవృత్తుల వారినందరినీ కాపాడుకోవాలిసిన అవసరం నగర ప్రజలకీ మరియు రాజకీయ పార్టీలకీ ఎంతైనా ఉందనీ, జనసేన పార్టీ ఇందుకు తగినట్టుగా వీరందరూ సమాజంలో గౌరవంగా బ్రతికేవిధంగా తగువిధంగా పాటుపడుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ముంతా బద్రి, ముంత లక్ష్మణరావు, అడ్డాల శివశంకర్, కొడగాలి కొండబాబు, పూడి మధు, ఆవుపాటి నూకరాజు, జి.కృష్ణ, జి.రామకృష్ణ, కొప్పాడి రమణ, కందాల రామారావు, మండల శ్రీనివాస్, బలసరి ప్రసాద్, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరి గోల్డ్ అధ్యక్షులుగా డా॥ గోపీనాధ్




కాకినాడ, మేజర్ న్యూస్ : రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్ 2025-26 సంవత్సరానికి నూతన అధ్యక్షులుగా వంశీ హాస్పిటల్స్ అధినేత డా॥ గోపీనాధ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు క్లబ్ అధ్యక్షులు నరహరిశెట్టి రవికృష్ణ ప్రకటించారు. రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో అధ్యక్షునిగా ఎన్నికైన డా॥ గోపీనాధ్‌కు ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎస్.శ్రీకాంత్ చేతుల మీదుగా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ అధ్యక్ష ఎన్నికల్లో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటూ ఎన్నికల ప్రక్రియ లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో నూతన అధ్యక్షులుగా ఎంపిక చేయడంలో ప్రెసిడెంట్ ఎన్నికల కమిటి నిర్ణయాన్ని పోటీలో ఉన్న ఇతర సభ్యులు కూడా ఆమోదం తెలపడమేకాక తమ సహాయ సహకారాలు క్లబ్‌కు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించడం గొప్ప విషయంగా ప్రస్తావించారు. రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్ 30వ అధ్యక్షులుగా డాక్టర్ గోపీనాధ్ ఎన్నికయ్యారని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, క్లబ్ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు వివరిస్తూ అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ గోపీని అభినందించారు. డాక్టర్ గోపి మాట్లాడుతూ రోటరి డిస్ట్రిక్ట్‌లో ప్రత్యేక గుర్తింపు పొందిన రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్‌కు అధ్యక్షులుగా ఎంపిక చేసిన క్లబ్ కార్యవర్గంతో పాటు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు. క్లబ్ యొక్క ప్రతిష్టను మరింతగా పెంపొందించేందుకు సభ్యులందరి భాగస్వామ్యంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్ సభ్యులు సత్తి రవిరెడ్డి మాట్లాడుతూ సేవారంగంలోనే డాక్టర్ గోపీ వైద్యసేవలు ప్రత్యేకంగా ప్రస్తావించదగిందని, కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో ప్రజలకు నిత్యమూ అందుబాటులో ఉంటూ వారిని రక్షించడంలో ఎటువంటి అరమరికలు లేకుండా వైద్యసేవలు అందించారని, అటువంటి వ్యక్తి క్లబ్‌కు అధ్యక్షులుగా ఎన్నికవడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి చందు, కోశాధికారి పవన్, అసిస్టెంట్ గవర్నర్ ఉదయభానుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఏ.పి. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేయాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ మంగళవారం కాకినాడ బార్ అసోసిఏషన్ బిల్డింగు వద్ద ఏ.పి. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు నిరాహార దీక్షలతో నిరశనలు చేపడుతున్న సందర్భంగా వారిశిబిరాన్నిసందర్శించి సంఘీభావాన్ని తెలియ చేసారు.ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈ ల్యాండ్ టైట్లింగ్ చట్టం ఒక అనాలోచిత మరియు తొందరపాటు నిర్ణయం అనీ, హక్కులు పొందేందుకు లోగడ ఉన్న12సంవత్సరాల అనుభవ దారుల పరిమితిని కేవలం 5సంవత్సరాలకి కుదించడం చూస్తుంటే ప్రభుత్వ మనుగడ 5 సంవత్సరాలతో సరిచేసుకుని తాము చేసిన కబ్జాలను, ఆక్రమణలను దొడ్డిదారిలో క్రమబద్ధం చేసుకునే కుత్సిత బుద్ధిని సూచిస్తోందని విమర్శించారు. దీనికి తోడు వీరి పనులకు వత్తాసుపలికే ప్రభుత్వ అధికారికి నిర్ణయాధికారం ఇస్తూ దిగువ కోర్టులకు పరిధిని లేకుండా చేయడం దేనికి సంకేతం అని దుయ్యబట్టారు. లేదా ఇలా చేసి ప్రజల ఆస్తులపై లిటిగేషన్ రాజేసి భయభ్రాంతులకి గురిచేసి లొంగదీసుకుని తమకు అనుకూలంగా అభ్యర్థుల ఎన్నికకి మార్గం సుగమం చేసుకునే ఎత్తు కాదా అని ప్రశ్నించారు.

పేద ప్రజలు తమకున్న అతి చిన్నపాటి ఆస్తికి సైతం తమ హక్కుకోసం ఎగువ కోర్టుకి వెళ్ళాలంటే సాధ్యమా అసలు మతి ఉండి చేసే పనులేనా ఇవిఅని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఇది కేవలం ఏకపక్ష నిర్ణయాలకి అనుకూలమైన విధానం అనీ, వ్యవస్థలనీ మరియు వ్యక్తులనీ చేతిలో పెట్టుకుని తోలుబొమ్మలా ఆడించేలా చేసే వంకర నిర్ణయమనీ దీన్ని తమ జనసేన పార్టీ వ్యతిరేకిస్తోందనీ, ఈ ప్రజావ్యతిరేక చట్టాన్ని రద్దుచేయాలంటూ న్యాయవాదులు చేస్తున్న నిరసనకి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నామని తెలియచేసారు.

## కె.పెదపూడిలో 'బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ'



అంబాజీపేట, మేజర్‌న్యూస్ : కె.పెదపూడి గ్రామంలో క్లస్టర్ 9 ఇంచార్జ్ దాసరి వీర వెంకట సత్యనారాయణ పరిధిలో బూత్ నెంబర్ 140లో జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మాజీ ఎస్సీ సెల్ నాయకులు మరియు కె.పెదపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ బూత్ 140 కన్వీనర్ పెదపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 469 ఇళ్ళు ఇంటికి తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రతి ఇంటి ఇంటికి తిరిగి 469 బాండ్లు పంపిణీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల ప్రకారం పూర్తి చేసారు. గ్రామ ప్రజలకు 2024లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఈ ఆరు పథకాలను నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి అమలు చేస్తారు అని హామీ ఇవ్వడం జరిగిందని ప్రజలకు వివరించారు. ఈ బాండ్లు పంపిణీ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమనాధం హనుమంతరావు, పెచ్చేటి శివ సత్య హరిబాబు, మంద రాజేష్ ఉందుర్తి పరంజ్యోతి, చిక్కం పల్లంరాజు, మోకా శ్రీనివాసరావు, పృథ్వి శ్రీనివాస్‌రావు, అంకం చాముండేశ్వరావు, పితాని నాగరాజు, గుత్తుల కృష్ణ, చిక్కాల వెంకటేశ్వర్‌రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని పూజిత అక్షతలు పంపిణీ



రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో అయోధ్య శ్రీరాముని పవిత్ర పూజిత అక్షతలు, అయోధ్య రామ మందిర పటం, ఆహ్వాన పత్రం గ్రామంలోని ఇంటింటికి పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్, ఆర్.యస్.యస్. కార్యకర్తలు, సమరత సేవా పౌండేషన్ ప్రతినిధులు, శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ, ధర్మ ప్రచార సేవా భక్త మండలి సభ్యులు పాల్గొన్నారని ధర్మ ప్రచార సేవా భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియచేశారు.

## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో కొత్త పెన్షన్‌లు పంపిణీ



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలో కొత్తగా మంజూరైన 75పెన్షన్‌లు, పెరిగిన 5836 పెన్షన్‌లు పంపిణీ చేయుటకు ఈ నెల 4-న ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ భాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మిలు రాజవొమ్మంగి వస్తున్నట్లు పిఏసిఎస్ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు ఎం పి డి ఓ కార్యాలయం వద్ద జరుగనున్నఈ కార్యక్రమంనకు జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,వైస్ సర్పంచులువార్డ్ మెంబర్లువైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధు లు, నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరుకావలసిందిగా రామకృష్ణ కోరారు.

## ఎస్.టి.యు. 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ




అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఈనెల 12 మరియు 13 తేదీలలో కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరగనున్న ఎస్.టి.యు. 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల పోస్టర్‌ను అంబాజీపేటలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు స్టేట్ కౌన్సిలర్ బోనం గంగాధర్, మండల శాఖ అధ్యక్షులు సి.హెచ్. సతీష్, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎస్. ప్రకాశరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పొట్టుపోతు శ్రీనివాసరావు, కుంపట్ల సుబ్బారావు, ఎం.డి.ఎన్.ఎం. షరీఫ్, బల్ల శివ, బల్ల సూర్యారావు, భ్రమరాంబికాదేవి, లలితా రాజి పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం
3 జనవరి 2024


# కైలాసభూమి అభివృద్ధికి ఆర్థిక సహాయం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామ శివారు అభివృద్ధి పరుస్తున్న కైలాస భూమికి భీమన సూరిబాబు 10000/- ఆర్థిక సహాయం చేశారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని జగ్గంపేటకు చెందిన భీమన సూరిబాబు, బ్రదర్స్ రూ. 10 వేలు నగదును వైసీపీ నాయకులు ఒమ్మి రఘురాంకి అందజేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ దాతల సహాయంతోను,ప్రభుత్వ నిధులతోను జగ్గంపేట శ్మశానంవాటికను అభివృద్ధి పరుస్తున్నామని, చాలా మంది దాతలు సహకరిస్తున్నారని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక సాయం అందించిన భీమన కుటుంబ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఏ.పి.యస్.ఆర్టీసీ ఉద్యోగుల సి.సి.ఎస్ డైరీ ఆవిష్కరణ



**గోకవరం, మేజర్ న్యూస్ :** ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగుల సి సి ఎస్ డైరీ ని డిపో మేనేజర్ యు. రామన్న ఆవిష్కరించారు. ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు సంఘం డెలిగేట్ అప్పాజీ డైరీని డిపో మేనేజర్‌కు అందజేశారు. అలాగే ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు డిపో అధికారులకు, డిపోలో పనిచేసే ఉద్యోగుల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. డైరీ స్వీట్స్ పంచి పెట్టారు. అలాగే పలు శాఖల అధికారులకు, పార్టీ నాయకులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చైర్మన్ పైడిమళ్ళ లక్ష్మణ్ , అధ్యక్షుడు ప్రగడ ప్రసాద్, సెక్రటరీ అక్కిరెడ్డీ కృష్ణ, చీకట్ల వెంకటేష్, నల్లా వీరబాబు, ఎస్ ఆర్ కె దొర, బి యస్ నారాయణ,సుబ్బారావు, కవల రామకృష్ణ, మండే శ్రీనివాస రావు,కే. బేబీ రావు, తదితరులు పాల్గొన్నారు.

# 6న స్వాతంత్ర్య సమరయోధులు, శతాధిక గ్రంథకర్త పడాల రామారావు శతజయంతోత్సవం

**– పడాల రామారావు జీవితం –సాహిత్యం పుస్తకాన్ని కలెక్టర్ కే.మాధవిలత ఆవిష్కరిస్తారు : డాక్టర్ కర్రి రామారెడ్డి**

**– 30 మంది సాహితీ ప్రముఖులకు పడాల రామారావు స్మారక పురస్కారాల ప్రధానం పడాల**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** కేంద్ర సాహిత్య అకాడమీ (న్యూఢిల్లీ), ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తూర్పుగోదావరి జిల్లాశాఖసంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, శతాధిక గ్రంథకర్త, అల్లూరి సీతారామరాజు చరిత్ర పరిశోధకులు, కమ్యూనిస్టు ఉద్యమనేత పడాల రామారావు శత జయంతోత్సవాలు ఈనెల 6వ తేదీ శనివారం స్థానిక శ్రీ కందుకూరి వీరేశలింగం ఆస్తిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరుపతలపెట్టినట్లు తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) గౌరవ అధ్యక్షులు డాక్టర్ కర్రి రామారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ రామారెడ్డి మాట్లాడుతూ 6వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, తొలుత ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తూర్పుగోదావరి జిల్లా శాఖ కళాకారులచే అభ్యుదయ గేయాలు, విభూతి బ్రదర్స్ చే పడాల రామారావుపై బుర్రకథ చెప్పబడుతుందన్నారు. ఉదయం 10 గంటలకు జరిగే ప్రారంభ సమావేశానికి కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులు మందలపర్తి కిషోర్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ చైర్మన్ ఆశపు రామలింగేశ్వరరావు హాజరవుతారు. డాక్టర్ కర్రి రామారెడ్డి కీలక ఉపన్యాసం చేస్తారు. ఉదయం 11:30 గంటలకు జరిగే మొదటి సదస్సుకు ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షత వహిస్తారు.



పడాల రామారావు జీవితం–వ్యక్తిత్వంపై డాక్టర్ పెనుమాకుల భాస్కరరావు, కార్మిక ఉద్యమనేత పడాలపై జీ. ఓబులేసు పత్రాలు సమర్పిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే 2వ సదస్సుకు నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి డాక్టర్ తరపట్ల సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారు. నాటక రచయితగా పడాలపై వాడ్రేవు సుందర్రావు, కవి, కథకుడు, వ్యాసకర్త పడాలపై పెనుగొండ లక్ష్మీనారాయణ, స్వాతంత్ర్య సమరయోధుడిగా, స్వాతంత్రోద్యమ చరిత్ర రచయితగా పడాలపై తోటకూర వెంకట నారాయణ, బాల సాహిత్య రచయితగా పడాలపై డాక్టర్ బిహెచ్.వి.రమాదేవి పత్రాలు సమర్పిస్తారు. సాయంత్రం 4 గంటలకు జరిగే ముగింపు సమావేశానికి ఎస్.కె.వి.టి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎబెల్ రాజబాబు అధ్యక్షత వహిస్తారు. గౌరవ అతిథిగా ఆర్వీఎస్ రాజు పాల్గొనగా ఎస్.కే.వి.టి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి పి.వి.బి. సంజీవరావు సమాపన ప్రసంగం చేస్తారు. సాయంత్రం 5 గంటలకు తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం), శ్రీ కందుకూరి వీరేశలింగం ఆస్తిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పడాల రామారావు జీవితం–సాహిత్యం పుస్తకావిష్కరణ సభ జరుగుతుంది. సభకు అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కె. మాధవీ లత, విశ్రాంత ఏపీ పోస్టు మాస్టర్ జనరల్ డాక్టర్ ముత్యాల వెంకటేశ్వర్లు, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, విశిష్ట అతిథులు రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టీ. కే. విశ్వేశ్వరరెడ్డి, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పుచ్చల రామకృష్ణ, వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, అరసం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ జనపాల కామేశ్వరరావు, అరసం జిల్లా కార్యవర్గ లోలభట్టు శ్రీనివాసరాజు, మల్లెమొగ్గల గోపాలరావు, బూడిద వీర్రాజు తదితరులు పాల్గొంటారని డాక్టర్ కర్రి రామారెడ్డి తెలిపారు. అరసం జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ పడాల రామారావు శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి జాతీయస్థాయిలో పలువురు ప్రముఖులు విచ్చేస్తున్నారని, ఈ సందర్భంగా 30 మంది సాహితీ ప్రముఖులకు పడాల రామారావు స్మారక పురస్కారాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అధ్యక్షులు పడాల వీరభద్రరావు, శ్రీ కందుకూరి వీరేశలింగం ఆస్తిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎబెల్ రాజబాబు, కళాశాల తెలుగు శాఖ నిర్వహకుడు పీ.వీ.బీ. సంజీవరావు, అరసం తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ జనపాల కాళేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు లోలభట్టు శ్రీనివాసరాజు, మల్లెమొగ్గల గోపాలరావు, బూడిద వీర్రాజు, చీకట్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రజకుల సమస్యల పరిష్కారానికి జనసేన అధిక ప్రాధాన్యత

**– కాకినాడ సిటీ ఇంచార్జ్ శశిధర్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా రజకులు సమస్యలతో అవుతున్నారని దీన్ని గుర్తించిన జనసేనాని పవన్ కళ్యాణ్ వాటిని పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యత చూపుతున్నారని కాకినాడ సిటీ జనసేన ఇన్చార్జి ముత్తా శశిధర్ అన్నారు. కాకినాడ సిటీలో జనసేన రజక సామాజికవర్గీయులకు అండగా నిలుస్తుందని ఆయన భరోసా కల్పించారు. మంగళవారం కాకినాడ ట్రెజరీ కోలనీలో ఉన్న రజక ప్రాంతంలో ఉన్న ఆ సామాజిక వర్గీయుల వద్దకు వెళ్లి వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అక్కడ దోబీఖానా నిర్మిస్తానని చెప్పి నిర్మించకపోవడం వల్ల నీళ్లు చాలా దూరం నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. బట్టలు ఉతికిన తర్వాత ఆర వేయడానికి స్థలం లేకపోవడం వల్ల వాయిదాలపై కొన్ని కొన్నిగా ఉతుకుతున్నామన్నారు. ఇవేకాక కుటుంబ పోషణ, చదువులు, ఇళ్ళు లేకపోవడం ఇబ్బందిగా ఉందని శశిధర్ దృష్టికి తెచ్చారు. ఈ ప్రభుత్వం సమస్యలను వదిలి కేవలం మాయమాటలు మాత్రమే చెప్తుందని, బీసీ కార్పొరేషన్ ద్వారా ఆదుకోవాల్సినా దానికి ఎటువంటి నిధులు విడుదల చేయకపోగా నిర్వీర్యం చేసిందన్నారు. జనసేన– టీడీపీ ఉమ్మడి కూటమికి మద్దతు ఇవ్వాలని తద్వారా తమకు మేలు కలుగుతుందని ముత్తా అన్నారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ జనసేన నాయకులు చోడిశెట్టి శ్రీమన్నారాయణ, నరం మణికంఠ, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నందు హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహారం పంపిణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు హెచ్ఐవి బాధిత పిల్లలకు జిల్లా మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో విదేశాలలో పనిచేస్తున్న మానవ హక్కుల సంఘం సభ్యులు రాణి సహకారంతో, కాశీ చంద్రావతి ప్రోత్సాహంతో ఒకొక్కరికి రూ.500/- విలువ గల పోషకాహారం కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంఎడంట్ జి.సూర్యకుమారి, మానవహక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుంచె నానిబాబు, ఉపాధ్యక్షులు జుత్తుక అప్పారావు, ఎండి.వల్లీభాష, ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాస్, రమాదేవి, శ్వేత, సుగంధం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఆర్‌జెడిని మర్యాదపూర్వకంగా కలిసిన లూథరన్ హైస్కూల్ కరస్పాండెంట్ 'నళిని'



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో ఎంతో ప్రాముఖ్యత గల లూథరన్ హైస్కూల్ కరస్పాండెంట్ జి.నళిని మంగళవారం విద్యాశాఖ ఆర్‌జెడి నాగమణిని కాకినాడ విద్యాశాఖ కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట లూథరన్ హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు ఎన్.ఫిలిప్ రాజ్, వినయ్, రాము, శ్యామ్, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 22వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటి యు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె మంగళవారానికి 22వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో సమ్మె శిబిరం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జి ఈ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో 22 అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారని, కనీసం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నారని, సమస్యలు వినే తీరిక ముఖ్యమంత్రికి లేదని, ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. జనవరి 3వ తేదిన కాకినాడ జిల్లా, కలెక్టర్ కార్యాలయం నందు బైఠాయిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు క్రాంతి కుమార్, రెడ్డి సీతారత్నం, పేపకాయల వీరవిజయ లక్ష్మీ, టి.ఎల్. పద్మ, సావిత్రి, స్నేహ, కాలె దేవి, నెహ్రూ కుమారి, చంటమ్మ, నాగమణి, లోవతల్లి, వసంతలక్ష్మీ, తులసి, వరలక్ష్మీ, అంగన్‌వాడి వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఎపి ఎన్‌జిఓల క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** ఎపి ఎన్‌జిఓల అసోసియేషన్ పెద్దాపురం యూనిట్ నూతన క్యాలెండర్‌ను సోమవారం ఎన్‌జిఓ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సెక్రటరీ డి.ప్రమోద్, అసోసియేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వి.సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, వైస్‌ప్రెసిడెంట్ టి.సాయి, సిహెచ్.ఉమాదేవి, వహిదా భాను, జీవన్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని ఉరితాళ్లతో సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విద్యాశాఖలో సమగ్రశిక్షా ఉద్యోగులను విలీనం చేసి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన రెగ్యులర్ చేస్తానని హామీ ప్రకారం సర్వ శిక్ష ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించేదాకా పోరాడతామని తెలియజేసారు. నిత్యవసరాల ధరలు పెంచి, నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం ఉద్యోగుల మెడకు ఉరితాడు బిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, సమగ్రశిక్షా ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.చంటిబాబు, సత్య నాగమణి మాట్లాడుతూ సమగ్రశిక్ష నిర్వహణ కోసం కేంద్రం 60%, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు కేటాయించాల్సి ఉండగా 4ఏళ్లలో రాష్ట్రం ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా, కేంద్రం విడుదల చేసే నిధులను సైతం పక్కదారి పట్టించి ఉద్యోగుల వేతనాలు విడుదల చేయకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పాఠశాలలను అందంగా తీర్చిదిద్దేందుకు పి.గన్నవరం మండలంలో ఆర్టు టీచర్లు అప్పులు చేసి పూర్తి చేసిన వాల్ ఆర్ట్ కి ఇవ్వాల్సిన రూ.4 లక్షలు బకాయిలను సైతం పెండింగ్లో పెట్టారని, నాడు–నేడు పథకాల విజయాన్ని ప్రభుత్వ ఖాతాలో వేసుకుంటూ అందుకు అహొరాత్రులు కష్టపడిన ఉద్యోగులను విస్మరించడం అన్యాయం అన్నారు. 2019 ముందు ప్రతిపక్ష హొదాలో జగన్ ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తానని, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు సమాన పనికి సమాన వేతనం ఇస్తానని, మినిమం టైమ్ స్కెల్ అమలు చేస్తానని ఆశలు పెట్టి ఈరోజు అమలు చేయకుండా జగన్ ప్రభుత్వం ఉద్యోగులను వెన్నుపోటు పొడిచిందన్నారు. పార్ట్ టైం టీచర్ల చేత ఫుల్ టైం పని చేయించుకుంటూ, ఆఖరికి పుస్తకాల లోడింగ్ అన్లోడింగ్ మహిళలని చూడకుండా రాత్రులు సైతం పనిచేయించుకుని, ఇప్పుడు రెండు గంటల వేతనాలు మాత్రమే చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించడం మినహా మరొక మార్గం జగన్ ప్రభుత్వానికి లేదని, కుటుంబాలను పోషించుకోలేని చావో రేవో తేల్చుకోకుండా పోరాటాన్ని విరమించేది లేదని హెచ్చరించారు.మంగళవారం కార్యక్రమనికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జేఏసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.చంటిబాబు, సత్యనాగమణి, ఏ.లోవరాజు, సహాయ కార్యదర్శులు జి.నారాయణ, శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.రాజు, ఎం.గంగాధర్ తదితరులు నాయకత్వం వహించారు.

# కళ్ళుండి చూడలేని స్థితిలో జగన్ ప్రభుత్వం

**– టీడీపీ జిల్లా నాయకులు శివరామ చంద్రరాజు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీలు 22రోజులు నుండి శాంతి యుతం గా సమ్మె చేస్తున్న కళ్ళుండి చూడలేని స్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని టీడీపీ జిల్లా నాయకులు డి. శివ రామచంద్ర రాజు, మండలటీడీపీ అధ్యక్షులు జి. పెద్దిరాజు లు అన్నారు. మంగళవారం మండలకేంద్ర మైన రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా అంగన్వాడీ లు చేస్తున్న నిరవధిక నిరాహార దీక్ష వద్ద కు వెళ్లి అంగన్వాడీ లకు మద్దత్తు తెలిపారు.అలానే గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈ సిరిమల్లె రెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె శాంతి రాజు, పి రామరాజు,గిరిజన సంఘం,సిఐటియు,మిడ్డే మీల్స్,డివైఎఫ్ఐ, మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈ సిరిమల్లె రెడ్డి మాట్లాడుతూ, అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించిన చంద్రబాబు పదేళ్లు ప్రతిపక్షంలో ఉండాల్సి వచ్చిందన్నారు.ఈరోజుకి కూడా ఆ ఘటనలు చంద్రబాబును వెంటాడుతున్నాయని గుర్తు చేశారు.యూనియన్ ప్రతినిధులను చర్చలకు పిలుస్తున్న మంత్రుల బృందం అంగన్‌వాడీలకు ఇస్తున్న వేతనాలపై అసత్యాలను చెబుతున్నారని మండిపడ్డారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా జీతాలను ఇస్తున్నామని వాస్తవాలను వక్రీకరించేలా ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందని మండి పడ్డారు,అంగన్‌వాడీల డిమాండ్లలో 8 డిమాండ్లను నెరవేర్చినట్లు మీడియాకు మంత్రి బొత్స సత్యనారాయణ అవాస్తవాలను చెప్పడం సరికాదన్నారు.అంగన్వాడి యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు కె వెంకటలక్ష్మి,సిహెచ్ కుమారి తదితరులు మాట్లాడుతూ, ఇప్పటివరకు అంగన్వాడీల సమ్మె శాంతియుతంగా పోరాటం సాగిందని,ఇకపై అంగన్‌వాడీల సత్తా ఏంటో జగన్ రెడ్డి ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు,ఇప్పటి వరకూ ఎంతో సహనంతో ఉద్యమాన్ని చేశామని,ఇకపై జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సివుంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి,నూక రత్నం,కె లక్ష్మి,చిన్నమ్మలు,రమణి, రమణ,రత్నం,రాజేశ్వరి, మంగ,రాధ,పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు,మిడ్డేమీల్స్ వర్కర్లు,డివైఎఫ్ఐ,టిడిపి నాయకులు టి శ్రీను,ఎం భాస్కర్,ఎల్ లక్ష్మణరావు, బాబురావు తదితరులు వున్నారు.

# ఆరోగ్య సేవలు పొందుతున్న లబ్దిదారులతో కలెక్టర్ ముఖాముఖి

**– జగనన్న సురక్ష వైద్య శిబిరాలు పట్ల ప్రజలు హర్షం**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కింద మెరుగైన వైద్య సేవలు, ఉచితంగా మందులు పంపణీ చేయ్యడంపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగిందనిజిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తోర్రేడు సచివాలయం – 1 లో " 2 వ విడత జగనన్న సురక్ష వైద్య శిబిరం" ను కలెక్టర్ సందర్శించి ప్రజల నుంచి వైద్య సేవల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ద్వారా ఏవిధమైన సేవలు పొందారు అని అడుగగా బిపి, సుగర్, ఈ సి జి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందచేసినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం లో డాక్టర్లు వైద్య సేవలు అందించి, ఆహారపు అలవాట్లు పై సూచనలు చేసినట్లు తెలిపారు. గత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం లో కంటి పరీక్షలు చేసి, నేడు కంటి అద్దాలు ఉచితంగా ఇచ్చినట్లు తెలిపారు. బీపీ షుగర్ కి ఉచితంగా 15 రోజులకు మందులు ఇచ్చారని పేర్కొన్నారు. మా సచివాలయం వద్ద ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చెయ్యడం ద్వారా ఈ ప్రభుత్వం ప్రజారోగ్యం కి పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నందుకు సిఎం కు కృతజ్ఞతలు తెలిపారు. తోర్రేడు కి చెందిన సన్నాసి మాట్లాడుతూ తన కాలుకు దెబ్బ తగిలిందని, ఈ వైద్య శిబిరం వద్ద చికిత్స చేసి, ఉచితంగా మందులను ఇచ్చారని తెలిపారు. జగనన్న కు కృతజ్ఞతలు తెలిపారు. బాలింతలకు డెలివరీ అనంతరం తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ ద్వారా ఇంటి వద్దనే దింపడం, తగున్స్ మందులు ఇస్తున్నట్లు కలెక్టర్ కి చెప్పారు. డాక్టర్లు వైద్య సేవలు అందించడం పట్ల సిఎం కు , వైద్యు లకి సన్నాసి కృతజ్ఞతలు తెలిపారు. తోర్రేడు కి చెందిన గర్భవతి పి. లక్ష్మి దేవి మాట్లాడుతూ, తాను గర్భం దాల్చిన సమయం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి లో చక్కటి వైద్య పరంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో డాక్టర్లు అందుబాటులో ఉండి, వైద్య సేవలు, మందులు ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చక్కటి పౌష్టి కాహారం, తగిన మందులు ఇస్తూ, ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం లో ప్రజలకు మరింత చెరువుగా వైద్య సేవలు అందించిన సిఎం జగనన్న కు ధన్యావాదాలు తెలిపారు. కలెక్టర్ వెంట డి ఏం హెచ్ వో డా కె. వేంకటేశ్వర రావు, ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డా పి. ప్రియాంక, తహశీల్దార్ పి. చిన్నారావు, ఎంపీడీవో , సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ, డిఎస్‌పిలను మర్యాదపూర్వకంగా కలిసిన తలాటం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో గల స్థానిక శ్రీ గంగా హెచ్‌పి గ్యాస్ మేనేజింగ్ పార్టనర్ తలాటం గంగాధరరావు నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమ వారం పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావును, పెద్దాపురం డిఎస్పి కె.లతాకుమారిలను మర్యాదపూర్వకంగా కలుసుకుని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దీనిలో భాగంగా పెద్దాపురం తహశీల్దార్ వజ్రపు జితేంద్రను, సిఐ వై.రవికుమార్, ఎస్సై వెలుగుల సురేష్‌లను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పూల బోకేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. అనంతరం శ్రీ గంగా హెచ్‌పి గ్యాస్ కంపెనీ స్టాఫ్, కార్యాలయంలో తలాటం గంగాధరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పూల బోకేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, సతీష్, భద్రరావు, పలువురు గ్యాస్ డెలివరీ బాయ్‌లు, తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## జీవన ధృవీకరణ పత్రాలు దాఖలు చేయాలి - ఎటిఓ కాళికృష్ణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం సబ్ ట్రెజరీ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు తమ ఫించన్లు పొందడానికి జీవన ధృవీకరణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్‌ను స్వీకరిస్తున్నట్లు పెద్దాపురం ఎటిఓ ఎ.కాళికృష్ణ తెలిపారు. పెద్దాపురం సబ్ ట్రెజరీస్ పరిధిలో సుమారు 1675 మంది పెన్సనర్స్ కలరని, లైఫ్ సర్టిఫికెట్‌లను జనవరి 1 నుండి ఫిబ్రవరి 29వ తేది వరకు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఫించనుదారులు లైఫ్ సర్టిఫికెట్లను మీసేవ కేంద్రాలు, అంతర్జాల కేంద్రాలు, తపాల కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం నందు కూడా అందజేయవచ్చునని ఎటిఓ తెలిపారు. సకాలంలో లైఫ్ సర్టిఫికెట్లు అందజేసి, ఫించన్ల చెల్లింపులను క్రమబద్ధీకరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేటినుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె...



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీ బుధవారం నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె సైరన్ మోగిస్తున్నామని సామర్లకోట సిపిఐ కార్యదర్శి, ఏఐటీయూసీ నాయకుడు పెదిరెడ్ల సత్యనారాయణ అన్నారు. గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు జరపకుండా మాట తప్పిన కారణంగా మున్సిపల్ కార్మికుల సమ్మె చేయడం, దానిపై మున్సిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్‌తో నిర్వహించిన చర్చలు అసంతృప్తిగా ముగిశాయని, గత్యంతరం లేని స్థితిలో సమ్మెకు దిగుతున్నట్లు యూనియన్ నాయకులు సత్యనారాయణ, బొత్సా శ్రీను, మల్లిపూడి లక్ష్మి, కె కిషోర్, మిరియాల పెద్ద లు చెప్పారు. ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని రూ. 26 వేలు చెల్లించాలని, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది స్కిల్, సెమిస్కిల్, హైస్కిల్, డ్రైవర్లు, స్కూల్ టాయిలెట్ వర్కర్లకు జీతాలు పెంచి పండగ జాతీయ సెలవు ఇవ్వాలి డిమాండ్ చేశారు. అలాగే సరెండర్ లీవ్లకు, పెండింగ్ లీవులకు డిఏ ఇవ్వాలని, నాన్ పిహెచ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పని పరిధి పెరుగుతున్నా, ప్రజలు పెరుగుతున్న సిబ్బందిని మాత్రం పెంచడం లేదని దానితో పని భారం అధిక మవుతున్న కారణంగా జనాభా ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.